మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 20 మార్చి 2024 పేజీలు 8

- రాళ్ల తొలగింపు పై రియల్ వ్యాపారుల్లో గుబులు
- ప్రతి వెంచర్ లేఅవుట్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటాం
- అక్రమ వెంచర్లపై అడ్డుకట్ట వేస్తాం
- మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్

# అక్రమ వెంచర్లపై మున్సిపల్ అధికారుల కొరడా

**కల్వకుర్తి మేజర్‌న్యూస్ :** అక్రమ వెంచర్లపై గత వారం రోజుల నుండి సూర్య దినపత్రికలో వస్తున్న వార్త కథనాలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ అసిస్టెంట్లతో కలిసి మంగళవారం కురుమిద్ద రోడ్డు లో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ వెనకాల 746/ఈ/1 సర్వే నెంబర్ గల వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి డోజర్ సాయంతో పూర్తిగా ప్లాట్ల రాళ్లను తొలగించారు. అక్రమ వెంచర్లపై మున్సిపల్ అధికారులు కొరడా జులిపించడంతో అక్రమాలకు పాల్పడిన రియల్ వ్యాపారంలో గుబులు మొదలైందని చెప్పవచ్చు, ఈ సందర్భంగా కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణ పరిధిలో ఉన్న అన్ని వెంచర్ల లే అవుట్లను పరిశీలించాలని టౌన్ ప్లానింగ్ కు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ వెల్లడించారు, అనుమతి లేని వెంచర్లను ఉపేక్షించేది లేదని, చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, ఇకముందు అక్రమ వెంచర్ల సమస్య లేకుండా చూసుకుంటామని పట్టణ ప్రజలకు భరోసానిచ్చారు, ఆయన వెంట టౌన్ ప్లానింగ్ సెక్షన్ అసిస్టెంట్లు శ్రీధర్, శ్రీకాంత్, యాదగిరి, రామ్ సాగర్ తదితరులు ఉన్నారు.



# మోదీని మూడోసారి ప్రధానిని చేసే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి : డీకే అరుణ

**మహబూబ్నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి ముఖ్య నాయకుల సమావేశం, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం మహబూబ్‌నగర్‌లోని కాళీకాంబ కళ్యాణమండపంలో జరిగిన విస్తృత స్థాయి ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న మహబూబ్‌నగర్ లోక్‌సభ అభ్యర్థి డీకే అరుణ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నరేంద్రమోదిని మళ్ళీ ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఒక అభ్యర్థిగా పని చెయ్యాలన్నారు. ఈసారి ప్రజల్లో మళ్ళీ ఈ ఓటు మోదీ కోసమే మళ్ళీ మోదీనే రావాలి అన్న నినాదం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్



మిగతా 2లో

# విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ, పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని మౌలిక సదుపాయాల కల్పన, ప్రహరీ, భద్రతా అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు పరిశీలించడంతో పాటు క్వ్యూస్షన్ పేపర్ సీల్ ఓపెనింగ్ క్లోజింగ్, సిట్టింగ్, ఫ్లయింగ్ స్కాడ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా విధులకు కేటాయించిన ప్రతిఒక్కరినీ తనిఖీచేసిలోనికి అనుమతించాలని, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. లోటుపాట్లు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని, విద్యార్థులకు పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంగళవారం రెండో రోజు ద్వితీయ భాష హిందీ పరీక్షకు 10,524 మంది విద్యార్థులకు గాను 10,505 మంది విద్యార్థులు నేటి పరీక్షకు హాజరుకాగా 19 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, డిఇఓ తెలిపారు. బిజినపల్లి బాలికల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పరీక్షల అబ్జర్వర్ రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ, మాల్ ప్రాక్టీస్కు పాల్పడుతున్న ఒక విద్యార్థిని డిబార్ చేయగా, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఇన్విజిలేటర్ కు షోకేస్ నోటీస్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

# ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం పాఠశాల



## ప్రారంభించిన జిల్లా ఎస్పీ రక్షిత కెమూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం పని ప్రదేశంలో శిశు సంరక్షణ కేంద్రం (వర్క్‌సైట్ ) పాఠశాల జిల్లా ఎస్పీరక్షిత కెమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటుకలు పట్టుకోవడం అలవాటు చేసుకున్న వారి చిన్ని చేతులు మొదటిసారిగా స్లేట్‌లను పట్టుకున్నాయని, వారిలో చాలామంది ఇంతకు ముందు స్కూల్ డ్రెస్ వేసుకోలేదు, లేదా సరైన స్కూల్‌కి వెళ్లలేదు, మంగళవారం వనపర్తి జిల్లా మెట్టుపల్లి గ్రామంలో ఒడిశాకు చెందిన ఇటుక బట్టీ కార్మికుల పిల్లల కోసం పని ప్రదేశంలో శిశు సంరక్షణ కేంద్రం వర్క్‌సైట్ పాఠశాలను ప్రారంభించడంతో చిన్నారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని ఆమె పేర్కొన్నారు. ఏడీఎట్ యాక్షన్ స్వచ్ఛంద సంస్థ (ఎన్‌జీవో) %+%. సురేష్ , చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ (సిడిపిఓ) ఆధ్వర్యంలో 49 మంది వలస కూలీల పిల్లలను పాఠశాలలో చేర్పించి తరగతులను ప్రారంభించారు. ఎయిడ్ ఎట్ యాక్షన్ మల్టీ-గ్రేడ్ టీచింగ్‌లో శిక్షణ పొందిన వాలంటీర్ ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం జరిగిందని, వారు 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నర్సరీనుండి 2వ తరగతి వరకు తరగతులు ప్రారంభించారన్నారు. ఎన్‌జీవో పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బూట్లు, యూనిఫామ్, పెన్సిళ్లు, నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు ఇవ్వడం జరిగిందని, చైల్డ్ డిపార్ట్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పప్పు బియ్యం కోడిగుడ్లు, బాలామృతం పౌష్టికాహారం ఇవ్వడం జరిగిందని, పాఠశాల పర్యవేక్షణను కూడా అందిస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్, సిడిపిఓ సిబ్బంది, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణం, ఆత్మకూరు సిఐ శివకుమార్, ఏహెచ్‌టీయు ఇన్చార్జి ఎస్ఐ అంజద్, వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న ,రామరాజు, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.



## మోదీని మూడోసారి ప్రధానిని చేసే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి : డీకే అరుణ

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మాజీ ఎం.ఎల్.సి రాంచందర్ రావు, పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి చితరంజన్ దాస్, క్రమశిక్షణ సంఘం నాయకులు నాఘురావు నామోజీ, పార్లమెంట్ కో - కన్వీనర్ నర్సింహా గౌడ్, పార్లమెంట్ కో - కన్వీనర్ బీమ్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ్‌పేట్ జిల్లా అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ మాజీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మ చారి, వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ఫత్తేపూర్ మైసమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ మండలం ఫత్తేపూర్ మైసమ్మ దేవాలయంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వాదము ఇచ్చి అమ్మవారి శేష వస్త్రంతో పాటుగా అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కృష్ణయ్య, ఇఓ మదనేశ్వర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, బి.రాఘవేందర్, యం.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ రథోత్సవ వేడుకలు



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని జుల్లెకల్ గ్రామశివారులో మంగళవారం సాయంత్రం భ్రమరాంబిక మల్లికార్జున రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. భ్రమరాంబిక మల్లికార్జున రథోత్సవానికి పూల హారాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం వేలాదిమంది భక్తుల మధ్య రథోత్సవాన్ని ముందుకు లాగారు .స్వామివారికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా శాంతినగర్ ఎస్సై సంతోష్ బందోబస్తు నిర్వహించారు.

## ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - ఇప్పటూర్ గ్రామ రైతు సురేష్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్ పేట మండల పరిధిలోని ఇప్పటూర్ చౌటపల్లి కారూర్ మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఫిల్టర్ ఇసుక సరఫరా చేస్తున్న వార్తలు వస్తున్న విషయం వాస్తవమే అట్టి ఇసుక సరఫరా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.జరిమానాలు విధించినా వాహనాలు సీజ్ చేసినా తమను ఎవ్వరూ ఏమీ చేయలేరు అన్నట్లు తిరిగి ఫిల్టర్ ఇసుక దందా కొనసాగిస్తున్నారు.వారిపై సంబంధించిన అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.వాగు పరిసర ప్రాంతాల్లో కొన్ని లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించడం జరిగిందని వారిని అలాగే వదిలేస్తే మరింత మట్టిని తరలించడం జరిగుతందని తెలిపారు. ఇసుకను ప్రభుత్వ భవనాలు సీసీ రోడ్లకు అవసరం ఉంటే అధికారికంగా అనుమతులు ప్రకటించి టన్ను ల లెక్క అమ్మాలని సూచించారు.ఇలా అనధికారికంగా చేయడం వల్ల ప్రభుత్వ పనుల పేరుతో మట్టిని ఫిల్టర్ చేసి నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది అని అన్నారు.

# తాండాల అభివృద్ధి కోసం కృషి చేస్తా

## - ఇచ్చిన మాట ప్రకారం సేవాలాల్ గుడిని నిర్మిస్తున్నా - ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** తాను ఎంఎల్ఏగా గెలిచిన తరువాత జడ్చర్ల అసెంబ్లీ పరిధిలో ఉన్న అన్ని గిరిజన తాండాలలో సేవాలాల్ మేరమ్మ యాడి దేవాలయ నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు కృషి చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి మండల పరిధిలోని వెంకటేశ్వర తాండా గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న ఎర్రవాడుక తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మేరమ్మ యాడి గుడి భూమి పూజా నిర్వహించి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాలమూరు పార్లమెంటు ఆదివాసీ సెల్ చైర్మన్ లింగం నాయక్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాసు యాదవ్ డీసీసీ మాజీ అధికార ప్రతినిధి జనంపల్లి దూష్యంత్ రెడ్డినవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య మాజీ మండల అధ్యక్షుడు నర్సింహ చారి రఘువీర శర్మ జహీర్ అక్తర్ షబ్బీర్ అలీ తులసి రాం నాయక్ ఖాజా మైనోద్దీన్ బంగ్లా రవి నీల్య నాయక్ కోట్ల రాజేష్ వెంకటేష్ గౌడ్ హజహర్ అలీ నీలకంఠ గిరిజన సేవాలాల్ ఉత్సవ కమిటీ నాయకులు కార్యకర్తలు జనంపల్లి అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ఆశయాలు కొనసాగించాలి - జిల్లా కార్యదర్శి లక్ష్మి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** ప్రతి మహిళ మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగించాలని జిల్లా కార్యదర్శి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా భగత్ సింగ్‌నగర్‌లో ఐద్వా ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచి భూస్వాముల గుండెల్లో బుగులు పుట్టేలా 16 సంవత్సరాలకే తుపాకీ చేత బట్టి ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలిచి అట్టడుగు కులాలకు బలహీనులకు నేనున్నానని భరోసాని ఇచ్చి ఊరురా తిరిగి ప్రతి ఇల్లు ప్రతిపల్లె నిరంతరం తనను తలుచుకునే విధంగా పోరాటం చేసి ఆదర్శంగా నిలిచి ఎంతో మందికి భూములు పంచారని ఆమె పేర్కొన్నారు. స్వరాజ్యం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మహిళల ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్ల కోసం పోరాడినా వ్యక్తి మల్లు స్వరాజ్యం అని తెలిపారు. మహిళలని చైతన్యవంతం చేసిన చరిత్ర మల్లు స్వరాజ్యంకే దక్కిందన్నారు. మేము కూడా ఆమె స్ఫూర్తితోనే పోరాటంలోకి అడుగుపెట్టామని, ఇప్పటికీ ఇంకా కొనసాగడానికి ఆదర్శం మల్లు స్వరాజ్యం అని, ఆమె ఆశయాల కోసం మా ఊపిరి ఉన్నంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని, ఆమె కోరుకున్న సమాజ మార్పు కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు ఉమా, జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, కవిత, శ్యామల, రక్షత భాగ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పియూ పీజి కళాశాలలో జాబ్ మేళా నిర్వహణ



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్‌లో ఎంఎస్ఎన్‌లాబ్స్ వారు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా డా.ఎన్. చంద్రకిరణ్ ప్రిన్సిపాల్ ప్రసంగించారు. వారు మాట్లుడుతూ ఆత్మ ధైర్యంతో ఇంటర్వ్యూలో పాల్గొని పియుకు పేరు తేవాలని అన్నారు. విలువలతో కూడిన ప్రవర్తనతో కలిగి ఉండాలని ఉద్యోగంలో మంచి నడవడిక మరియు ప్రవర్తన ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పలికారు. ఉమారాణి సీనియర్ మేనేజర్ హెచ్‌ఆర్‌ఎంఎస్ఎన్ వారు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ను మరియు ప్రక్రియ భవిష్యత్తు గురించి వివరించారు. డాక్టర్‌ఎస్ఎన్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్వీ లక్ష్మీకాంత్ రాథోడ్ ,డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ క్యాంపస్ డ్రైవ్ లకు అనుమతి మరియు వసతులు కల్పిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎం ఎస్సి ఫార్మసీ విభాగం నుండి 69 మంది విద్యార్థులు హాజరుకాగా 31 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు మౌఖిక పరీక్షకు తదుపరి అర్హులను త్వరలో వెల్లడిస్తామని ప్లేస్మెంట్ అధికారి తెలిపారు.

## పదవ తరగతి పరీక్ష విద్యార్థులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో యువక మండలి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థి, విద్యార్థులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్ మాట్లాడుతూ మరికల్ యువకమండలి కార్యాలయము వద్ద 10 తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసూరు రవికుమార్, రాఘవేందర్, జి గోవర్ధన్, హరీష్, కట్టప్ప, జే మల్లయ్య, మంగలి రఘు, యువకుమండలి కార్యవర్గ సభ్యులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రమైన జమ్మిచేడు దేవాలయం





**గద్వాల్ మేజర్ న్యూస్ :** నడిగడ్డ ఇలవేల్పు కోరిన కోరికలు తీర్చే జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ దేవాలయం మంగళవారం భక్తులతో క్రిక్కిరిసిపోయింది. గద్వాల రాయచూరు కర్నూల్ హైదరాబాద్ ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల భక్తులు వివిధ వాహనాలలో అమ్మవారి దగ్గరకు ఉదయం నుండే తరలివచ్చారు. దీంతో జమ్మి చేయడు పరిసరాలు భక్తుల దాసంగాలు, మొక్కులతో మారుమోగిపోయింది. కర్నూలు గద్వాల రహదారి వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడగా పోలీసులు క్రమబద్ధీకరించారు. దేవాలయంలో త్రాగునీరు ఇబ్బంది ఏర్పడినట్లు భక్తులు తెలిపారు. అక్కడక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అన్నారు.

## మంచినీటి సమస్య తీర్చాలని ఎంపీడీవోకు వినతి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీడీవో శంకర్ కు వినతిపత్రం అందజేశారు చెరువులు కుంటలు ఎండిపోయాయని దీంతో వ్యవసాయ పొలాల దగ్గర బోర్లు ఎండిపోయాయని భూగర్భ జలాలు అడుగంటి పోయాయని రాబోయే ఎండాకాలంలో గ్రామాల్లో ఎక్కడైతే మంచినీటి ఇబ్బంది ఉందో అక్కడ బోర్లు వేయించి నీటి సమస్యను పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు శ్రావణ్ కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వడ్డేమాన్ రవి మండల పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు చారి లాలూ నాయక్ పులేందర్ యాదగిరి తదితరున్నారు

## ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి : ఎంఈఓ బాసు నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని ఎంఈఓ బాస్ సూచించారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలో 8 సెంటర్లలో పరీక్షా కేంద్రాలను నిర్వహించడం జరిగిందన్నారు, 1741 మంది విద్యార్థులకు గాను 1733 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయడం జరిగిందని తెలిపారు, 8 మంది విద్యార్థులు గైహజరైనట్లు వెల్లడించారు, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకొని శ్రద్ధగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు.

## పోషకాహారం పై అవగాహన



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు పోషకాహారం పై అవగాహన పెంచుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ కల్పన తెలిపారు మంగళవారం మండల పరిధిలోని వేముల మసిగుండ్లపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు బాలింతలు గర్భిణీలు చిన్నపిల్లలు విధిగా అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసిన పోషకాహారం వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందజేసిన మురుకులను బాలామృతం గుడ్లు వివిధ రకాల ఆహారాన్ని ప్రభుత్వం అందజేసి గ్రామాల్లో ఉండే పేద పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూప. రాణి. గర్భిణీలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

### - పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్





**నాగర్‌కర్నూలు, మేజర్‌న్యూస్:** జిల్లా నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లాలోని 22 మంది నోడల్ అధికారులతో నిర్వహించినసమీక్ష సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్, అన్నారు మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్, మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని నోడల్ అధికారులు ప్రతి ఒక్కరూ తమకు విధులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సమన్వయంతో పని చేయాలని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్, అన్నారు. జిల్లాలో మొత్తం 22 మంది నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల్లో నోడల్ అధికారులకు ఎంతో బాధ్యత ఉంటుందని దీనిని సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అలాగే నోడల్ అధికారులకు కేటాయించిన విధులు పైన పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు. నోడల్ అధికారులకు కలెక్టర్ వారి విధులు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. దీంతో పాటు ఎన్నికల నియమావళి ప్రకారం ప్రతి ఒక్కరూ వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత కూడా ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో అన్ని విషయాల్లో నిబంధనల ప్రకారం తమ విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. నోడల్ ఆఫీసర్స్‌కు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని గత ఎన్నికలలో అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఈ లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు సలహాలు అందించారు. ఆఫీసర్లకు ట్రైనింగ్ ఏర్పాటు చేయాలని ,ఈవీఎం కమీషనింగ్, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్, ఈవీఎం మేనేజ్మెంట్ రాండ్మైజేషన్ పోలింగ్ పర్సన్స్ డేటా ఎంట్రీ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నామినేషన్, డేటా ఎంట్రీ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి డైలీ వారి రిపోర్టులు, ఓటర్ హెల్ప్ లైన్ గురించి సుదీర్ఘంగా వివరించారు. ఈ లోక్‌సభ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు గురించి అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై తగిన సలహాలు సూచనలు వివరించారు. ఎన్నికల్లో నగదు పట్టు బడితే పాటించవలసిన నిబంధనలు గురించి అవగాహన కల్పించారు. %జ%- విజిల్ వచ్చిన పిర్యాదులు పై ఎలా స్పందించాలో వివరాలు తెలియజేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పి.ఉదయ్ కుమార్, కోరారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే సీతారామారావు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, అధికారులు. పాల్గొన్నారు.

# జూ.కళాశాలలో క్విజ్, మానవ హారం

### - ప్రతీ ఒక్కరు ఓటర్ నమోదుకై కృషి చేయాలి - జిల్లా నోడల్ అధికారి




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** బాలికల జూనియర్ కళాశాలలో ఓటరు చైతన్య మానవ హారం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా స్వీప్ కార్యక్రమాల నోడల్ అధికారి డా.శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. తెలంగాణా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా, స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాల్లో, పలు పాఠశాలల్లో, కళాశాలల్లో క్విజ్ పోటీ, మానవహారం, సంకల్ప పత్రాలు నింపడం తదితర నిరంతర కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. సోమవారం నాడు బాలికల కళాశాలలో క్విజ్ పోటీ మరియు మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ.. విద్యార్థుల ద్వారా ఓటర్లలో చైతన్యం తీసుకు రావడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు రూపొందించిందని, 18సం. దాటిన ప్రతీ వారందరూ కొత్త ఓటరుగా నమోదు కోసం కృషి చేయాలని నోడల్ అధికారి అన్నారు. విద్యార్థినులు, అధ్యాపకులు మానవహారంగా సర్కిల్ రూపంలో నిల్చొని అందరికీ వినిపించేలా పలు నినాదాలిచ్చారు. ఓటు హక్కు... ప్రజల హక్కు, నిర్భయంగా ఓటేద్దాం... ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం, ఓటేసే బాధ్యత....మనందరి బాధ్యత, ఓటరు చైతన్యం.. ప్రజాస్వామ్య ప్రభంజనం, వోట్ ఫర్ డేమక్రసి నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహా, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి కరుణశ్రీ, అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

# భగత్ సింగ్ వర్ధంతి సభల వాల్ పోస్టర్ విడుదల




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో పిడిఎస్‌యు కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ కామ్రేడ్ భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, భారతదేశ విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు, నేటి యువతరం భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు, మోడీ మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాడాలని సూచించారు, ఈనెల 15 నుండి 30 వరకు పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ స్వామి, విద్యార్థులు బాలకృష్ణ, సాయి, వంశీ, భరత్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు : సీఐ జి. చంద్రశేఖర్



**మక్తల్, మేజర్‌న్యూస్:** ఈనెల 9,10 తేదీలలో మెదక్ జిల్లా రామాయణం పేటలో జరిగిన 8వరాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ రేస్ పోటీలలో రాష్ట్రంలోని 22 జిల్లాల నుండి 210 మంది బాలబాలికలు పాల్గొన్న, రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో, నారాయణపేట జిల్లా నుండి మొదటిసారిగా రాష్ట్రస్థాయి సైకిలింగ్ పోటీలలో పాల్గొన్న యం.శ్రీ చాతుర్య 9వ ర్యాంక్ యు .వినయ్ 7వ ర్యాంక్ వి.అక్షర 12వ ర్యాంక్ డి.చక్రవర్తి 11వ ర్యాంక్ బి.మహేశ్వరి 15వ ర్యాంక్ అబ్దుల్ రెహమాన్ 20వ ర్యాంక్ సాధించి ప్రతిభ కనపరిచిన 6 మంది బాలబాలికలను ఈనెల19న, మక్తల్ పోలీస్ స్టేషన్లో సీఐ జి.చంద్రశేఖర్ ,మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం వారిని అభినందించి, ఘనంగా సన్మానించి సర్టిఫికెట్స్ ,మెడల్స్‌ను అందజేశారు. సీఐజి. చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని, ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందుతారని క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలుపుతూ, నేను కూడా విద్యార్థి దశలో హాకీ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో పాల్గొని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించానని, క్రీడలకు మా వంతు సహకారం అందిస్తామని, రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలకు పంపుచున్న విశ్రాంత పీఈటి బి. గోపాలమును సీఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్, వి. శివ శంకర్ పాల్గొన్నారు.

## ఓటరు చైతన్యంపై ఛాత్రో ఉపాధ్యాయులకు అవగాహన



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వజిల్లా విద్యాశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఛాత్రోపాధ్యాయులకు ఓటర్ చైతన్యంపై అవగాహన కల్పించారు. స్వీప్ ఆక్టివిటీస్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ సంవత్సరము క్షేత్ర ఉపాధ్యాయులకు ఎన్నికల ప్రక్రియలో భాగంగా కిస్ పోటీలు నిర్వహించారు. ఆరు గ్రూపులుగా జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్ఎస్సి సుల్తానా, సుధాకర్ రెడ్డి వ్యవహరించారు. ప్రథమ సంవత్సర ఛాత్రోపాధ్యాయులు షైనాస్ బేగం, సుమయ సుల్తానా, తారక, స్వాతి, భవాని,సాత్విక్ విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ కళాశాల ప్రధానోపాధ్యాయులు మీరాజుల్లా ఖాన్,లియాకత ఆ ళి,రామకృష్ణారావు, సత్యనారాయణ, లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, రఫీ పాల్గొన్నారు.

## నేడు పెరపళ్ళ గజలమ్మ జాతర

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** పెరపళ్ల గ్రామంలో గజలమ్మ దేవతకు అమ్మవారి భక్తులు, గ్రామ ప్రజలు, గిజినలు సుదురా ప్రాంతాల నుండి వచ్చి పెద్ద ఎత్తున నిన్న బోనాలు సమర్పించుకున్నారు. నేడు జాతర మరియు రెట్ట పట్టు ఆటలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర విజయవంతం చేయాలని పేరపళ్ళ గ్రామ పెద్దలు, ప్రజలు తెలియజేశారు.

## సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించే మాస సంచిక “నిలువురాళ్లు”

### - మండల విద్యాధికారి వెంకటయ్య




**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వెంకటయ్య. నిలువురాళ్లు,మూడవ మాససంచికను వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటయ్య మాట్లాడుతూ విద్యా ప్రగతి, స్ఫూర్తిదాయక కథనాల సమాహారంతో, జిల్లాలోని వివిధ క్షేత్రాల ప్రాముఖ్యత కథనాలతో, మహనీయుల జీవిత చరిత్రలు,నీతి కథలు, జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అవలంబిస్తున్న వినూత్నమైన బోధనా పద్ధతులు, వివిధ పండుగల ప్రాముఖ్యతలు, మొదలగు అంశములతో దిగ్విజయంగా మన నిలువురాళ్లు మాస సంచిక రెండు సంచికలు దిగ్విజయంగా పూర్తిచేసుకొని మూడవ సంచికలోకి అడుగుపెట్టడం సంతోషకరమని, ఆనందదాయకమని అన్నారు.మూడవ సంచిక ఈ మార్చి నెల మూడవ నిలువురాళ్లు సంచికను మీకు అందిస్తున్నామని, ప్రతినెలా అందించే ఇట్టి మాస సంచికను ప్రతి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అందరూ వినియోగించుకొని మాససంచికలోని పలు అంశాలను విద్యార్థులకు తెలియజేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేయాలని అన్నారు. వివిధ పాఠశాలలో అవలంబిస్తున్న వినూత్న బోధన పద్ధతులను, విద్యార్థుల సృజనాత్మకత చిత్రమాలికలను, రచనలను, పద్యాలను, వివిధ పాఠశాలల్లో అభివృద్ధికై చేపడుతున్న కార్యక్రమాలను, నిలువురాళ్లు మాస సంచిక ద్వారా తెలియజేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. భీమ్ రెడ్డి, మండల వనరుల కేంద్రం యం.ఐ.యస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, అల్తాఫ్ హుస్సేన్, సీఆర్పీలు సుగుణ, సునీత, పరిమళ పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘనసన్మానం

### - పాలమూరు ప్రగతికి నిరంతరం కృషి - తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ అభివృద్ధితోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాల్లో కూడా అభివృద్ధికి కృషి చేస్తానని తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఒబేదుల్లా కొత్వాల్ ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలని సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాతో పాటు తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి అన్నివిధాల శ్రమిస్తానని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ నటరాజ్,, వైస్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్, ట్రెజరర్ జగపతిరావు, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ జి.రమణయ్య , జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త బాబుల్ రెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది వసుంధర, హేమలత, సునీత, వెంకటేష్, రవి, రాజేష్, పరుశురాం పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు : సిడిపిఓ సుజాత





**మనవపాడు మేజర్ న్యూస్:** గ్రామాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్తలు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిడిపిఓ సుజాత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని మానవపాడు, ఉండవెల్లి, ఇటిక్యాల మండలాల అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సుజాత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న మహిళలకు గర్భవతులకు పోషణ పక్షం పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రధానంగా బాలింతలు, గర్భవతులకు జొన్నలు, రాగులు, పండ్లు, కూరగాయలు, ఇతర పోషక పదార్థాలను తినేలా వాళ్లకు అవగాహన కల్పించాలని అన్నారు. పోషణ పక్షం కార్యక్రమం ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించాలని అన్నారు. అలాగే గర్భవతులకు శ్రీమంతాలు మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌హెచ్‌టీఎస్‌యాప్ పై అవగాహన: ఎన్ హెచ్ టీ ఎస్ యాప్ గురించి అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ యాప్ ద్వారా ఆన్లైన్లో సర్వే నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఉండే అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్నటువంటి కుటుంబాలను, మహిళలను, గర్భవతులను, బాలింతలను, పిల్లలను సర్వే చేసి ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలను ప్రతిరోజు నిర్వహించాలని ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 :30 గంటల వరకు నడపాలని అన్నారు. వేసవికాలం కావడంతో చిన్నారులను జాగ్రత్తగా చేసుకోవాలని, ఇలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఆస్మా, వెంకటేశ్వరి, పరమేశ్వరి, సురేష్, మూడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించాలి

### - పాలమూరు పార్లమెంట్ స్వతంత్రం అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం



**మక్తల్, మేజర్ న్యూస్:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఏమాత్రం తెలంగాణపై ప్రేమ ఉంటే వెంటనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జాతీయ హోదా ఇవ్వాలని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రామలింగం అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఈ యొక్క ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం పూర్తిశ్యామలం అవుతుందని అన్నారు. ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసిన గొప్ప పనులు ఏంటని వారు ప్రశ్నించారు ఉమ్మడి పాలమూరు జిల్లా నాటి స్వాతంత్రం నుంచి నేటి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయింది అయినా కూడా ఇంకా వెనకబడిపోతూనే ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే జాతీయ హోదా ప్రకటించి ఉమ్మడి పాలమూరు జిల్లాకు మంచి చేసే మార్గం చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తమకు అనుకూలంగా మలుచుకొని పేద ప్రజలను మోసం చేశారు అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి 100 రోజుల పరిపాలన దాటిన నేటి వరకు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు అని వెంటనే రైతుబంధు నిధులు రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు

## బదిలీపై వెళ్లిన ఎంపిడివోకు ఘన సన్మానం



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఎంపిడివో ప్రభాకర్‌ను ఎంపీపీ బక్క రాధ, మండల అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ ఈ మధ్యనే బదిలీపైవెళ్లిన ఎంపిడివో చేసిన సేవలను ప్రజాప్రతినిధులు అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీవో నరసింహ్మా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ కలిమ్ పాషా, ఎంపీటీసీలు కలించర్ల గోపాల్ గుప్తా, ఈశ్వరమ్మ, మాజీ సర్పంచులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో మూడవరోజు ఎన్ఎస్ఎస్ శ్రమదానం



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** 1వ యూనిట్ వాలంటీర్స్ పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కొత్తపేట గ్రామం లో మూడో రోజు విధులలోభాగంగా మంగళవారం దర్గా పరిసర ప్రాంతాలలో, వాటర్ ట్యాంక్ దగ్గర చెత్త చేదరాన్ని తొలగించి, ఒక చోటు కు చేర్చి అంటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రిసోర్స్ పర్సన్ డా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవాలని, జాతీయసేవా పథకం ద్వారా విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి చెందుతారని, గ్రామస్తులకు మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. సాంఘిక దూరలోచనలను రూపు మాపాలని అన్నారు. కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి డా రవి కుమార్, బి. సిద్ధ రామ గౌడ్, డా పండుగ రామరాజు, శంకర్, గ్రామస్తులు ఆంజనేయులు, తిరుపతన్న మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేద్దాం

### - సిపిఎం జిల్లా నాయకుడు ఏపీ మల్లయ్య




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ఆశయ సాధనకు కృషి చేద్దామని సిపిఎం జిల్లా నాయకుడు ఏపీ మల్లయ్య అన్నారు. మల్లు స్వరాజ్యం రెండవవర్ధంతి కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఏపీ మల్ల మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడిన యోధురాలు మల్లుస్వరాజ్యమని కొనియాడారు, ఆమె యొక్క స్ఫూర్తితో పేద రైతుల, వ్యవసాయ కార్మికుల పక్షాన నిలబడి సిపిఎం కార్యకర్తలు పాలక ప్రభుత్వాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి పి, పరశురాములు, నాయకులు జగన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మీసాల వెంకటయ్య, యుటిఎఫ్ నాయకులు నరసింహ, కృష్ణయ్య ,సిపిఎం నాయకులు తిరుపతి కొండల్ వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# త్రాగునీరుకి అధికారుల స్పందన

## - సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు





**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఐజ మండలంలోని సంకపురం గ్రామంలో నిన్న సూర్య దినపత్రికలో ప్రచురితమైన దాహంతో అల్లాడిపోతున్న సంకపురం గ్రామ ప్రజలు అనే కథనానికి స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం గ్రామీణ నీటి సరఫరా అధికారులు ఎస్సీఇ, డిపిఓ, ఈఈ, డివైఈఈ, ఎఈఈ, ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీలతో కలిసి సంకపురం గ్రామంలో సందర్శించి గ్రామంలో ఏర్పడ్డ తాగనీటి ఎద్దడి ప్రజలను రక్షించేందుకు సమస్య మూలాల నుండి తెలుసుకొని మోటార్ సమస్య ఉందని వెంటనే గ్రామపంచాయతీ నిధుల నుండి కొత్త మోటార్ ని ఫిట్ చేయించి. పైపులైన్లు ఎక్కడైతే లీకేజ్ ఉన్నాయో అక్కడ పూర్తి పైపులు మార్చి ఎటువంటి ఆటంకాలు లేకుండా గ్రామ ప్రజలకు తాగునీటి సౌలభ్యం ఏర్పరిచారు. వార్తాపత్రికల్లో వార్త రాసి సమస్య పరిష్కారానికి చేయూతనందించిన ప్రతి ఒక్కరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ పనుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



**వంగూరు మేజర్‌న్యూస్:** ఉపాధి హామీకూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని వెంకటాపూర్ ఉప్పలపహాడ్ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ గత సంవత్సరం ఐదు వారాలు పని చేసిన పనులకు కూడా ఇంతవరకు బిల్లులు అందలేదని ఆయన వాపోయారు. కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో కనీస వసతులను కూడా అధికారులు కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. సంబంధిత ఈజీఎస్ అధికారులు కూలీలతో గొడ్డు చాకిరి చేయించి వారికి బిల్లులు చెల్లించడంలో కానీ వసతులు కల్పించడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూలీలకు కనీసం 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి బాలస్వామిఅలివేల సైదులు మణెమ్మతిరుపతయ్య కృష్ణయ్య సాలమ్మ కృష్ణవేణి నిర్మల బాలయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



**వనపర్తి రాజీవ్‌చౌక్, మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణానికి చెందిన గంధం ఆంజనేయులు తండ్రి చిన్నయ అనే వ్యక్తి 2015 నుంచి వనపర్తి పురపాలక సంఘంలో శానిటైజేషన్ విభాగంలో అవుట్సోర్సింగ్ సిబ్బందిగా పనిచేస్తున్న ఇప్పటి వరకు ఎటువంటి వేతనం ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు అతని శ్రమదోపిడి చేస్తున్నారని, అతను ఎన్నిసార్లు జీతం గురించి అడిగిన వారు పట్టించుకోవడం లేదని, విధి లేని పరిస్థితులలో వనపర్తి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులను , జిల్లా కమిటీని సంప్రదించి మధ్య వర్తిత్వము వహించి న్యాయం చేయమని కోరడంతో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ నుంచి ఈ సమస్యను పరిష్కరించే దిశగా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిటి శ్యామ్, జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొండేరు గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్





**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ రితిరాజ్ %ఖూా%ఆదేశానుసారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునేలా వారిలో నమ్మకం, బరోసా, భద్రత కలిగేలా ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో %ఖదీూ% కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందనీ ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, బరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్సై గారు తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలు కలిసి విధులు నిర్వర్తిస్తాయని తెలిపారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
20 మార్చి 2024

## బీమా చేయండి ధీమాగా ఉండండి




**జడ్చర్ల మేజర్ న్యూస:** బీమాపాలసీ చేయడం వల్ల కుటుంబానికి ఆర్థికపరమైన భరోసా ఉంటుందని జడ్చర్ల ఎస్ఐ చంద్రమోహన్, శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ఉమ్మడి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీహరి అన్నారు. జడ్చర్లలో ఫుట్ వేర్ షాప్ తో జీవనోపాధి పొందుతున్న మహేష్ (35) అనే వ్యక్తి నెల రోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. గత నాలుగు సంవత్సరాల క్రితం అతను శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ తీసుకున్నారు. ఈ క్రమంలో విడుదలైన రూ .5 లక్షల 80 వేలు చెక్కును అతని భార్య సాయి ప్రియకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలసీదారు ఉన్నా లేకపోయినా.. వారి కుటుంబాలకు ఆర్థికంగా ఎటువంటి సమస్యలు లేకుండా భరోసా కల్పించేది బీమా పాలసీ అన్నారు. దీనివల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాల నుంచి కాపాడి ఆర్థికంగా సహాయపడుతుందని,ప్రతి ఒక్కరూ బీమా పాలసీ తీసుకోవాలని, కుటుంబానికి భరోసా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో షాద్ నగర్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ , సేల్స్ అధికారి యాదగిరి, సిబ్బంది శేఖర్ గౌడ్ (ఎంపీటీసీ ), రాజ మల్లారెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్,శ్రీశైలం, జంగయ్య, పర్వతాలు, మమత, ఉదయ్ కుమార్ రెడ్డి ,వెంకట్ రాములు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కాకర్ల పహాడ్ దేపల్లి గ్రామ బిఆర్ఎస్ బాలయ్య, నరేష్ రాములు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో కాకర్ల పహాడ్ దేపల్లి గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ నాయకులు బక్క బాలయ్య నరేష్ దేపల్లి గ్రామానికి చెందిన రాములుతో పాటు యాభై మంది బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మరియు మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## విద్యార్థినిలకు నృత్య పాటల పోటీలు నిర్వహణ



**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :–** మంగళవారం ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కల్చరల్ అండ్ లిటరరి క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల స్థాయి నృత్య మరియు పాటల పోటీలను నిర్వహించారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయకుమార్ వివరాలు తెలియజేస్తూ, విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు .కల్చరల్ కోఆర్డినేటర్ వి పుష్పలత మాట్లాడుతూ, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లోని భయాందోళనలో పారద్రోలి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కల్చరల్ అండ్ లిటరరీ ఈవెంట్స్ కు సంబంధించిన బ్రోచర్ను విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు సునీత ,అభినయ, యాదయ్య ,ప్రభాకర్, వెంకటయ్య గౌడ్ ,జగదీశ్వరి, అరుణ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జిల్లా వాసికి గోల్డ్ మెడల్

**నారాయణపేట టౌన్ మెజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కు చెందిన రవి కుమార్ 4/400మీటర్ల రిలే పరుగులో గోల్డ్ మెడల్ సాధించాడు.చండీగఢ్ లో జరిగిన పోటీల్లో జిల్లా నుంచి పాల్గొని అసమాన ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమణ తెలిపారు.గోల్డ్ మెడల్ సాధించిన రవికుమార్ ను అసోసియేషన్ అధ్యక్షుడు సభ్యులు అభినందించారు

# వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన శ్వేతా ప్రియదర్శిని





**అయిజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ కేంద్రంలోని బీసీ ఎస్సీ వసతి గృహాలను జిల్లా బీసీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి శ్వేతా ప్రియదర్శిని మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు చక్కగా రాసి ప్రభుత్వ వసతి గృహాలకు పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వార్డెన్లకు సూచించారు. ప్రతి విద్యార్థి ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించాలని ఆ విధంగా వారికి పౌష్టికాహారం అందిస్తూ ప్రశాంత వాత వాతావరణాన్ని కలగజేస్తూ పరీక్షలు పూర్తయ్యేంతవరకు ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని రకాలుగా వారికి సహాయ సహకారాలు అందించి విద్యార్థులు ఏ గ్రేడ్ లోనే పాస్ అయ్యే విధంగా వార్డెన్లు చొరవ తీసుకోవాలని అన్నారు. శ్వేత ప్రియదర్శిని వెంట వార్డెన్లు కృష్ణ, శేఖర్ ,వసతి గృహాల సిబ్బంది ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు - యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కవాతు నిర్వహించడం జరుగుతుందని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యత్మక గ్రామాలైన లింగంపల్లి, కర్ని, దాసర్ దొడ్డి గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఐ.టి.బి.పి, కవాతు నిర్వహించడం జరిగింది అని యస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని యస్.ఐ తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్‌ను పోలీస్ జాగిలతో తనిఖీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను పోలీస్బాంబు స్కాడ్, జాగిలాలతో,మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సురేంద్రబాబు మాట్లాడుతూ... ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాలు రవాణా చేసిన సరఫరా చేసిన అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే అనుమానిత వ్యక్తులు ఎవరైనా బ్యాగులు గాని, వాహనాలు గాని జన సామర్థ్యం గల ప్రాంతాల్లో, పబ్లిక్ ప్రదేశాలలో వదిలివేయబడి ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఏఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో బాంబు స్కాడ్, పోలీస్ జాగిలాలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశావాహులు పెట్టుకున్న ఆశలు నెరవేరుతాయా..!

## - చైర్మన్ , వైస్ చైర్మన్ పదవులకు రాజీనామా



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీలో చైర్మన్ గట్టు యాదవ్ ,వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌ల పై తారాస్థాయిలో వ్యతిరేకం రావడం వల్ల అవిశ్వాసం పెట్టేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఎప్పుడెప్పుడు అవిశ్వాసానికి తెరపడుతుందని భావించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, కౌన్సిల్ సభ్యులు అనుకున్న విధంగానే అవిశ్వాసం వీగిందనే చెప్పాలి. బిఆర్ఎస్ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి పలుమార్లు సర్ది చెప్పి అవిశ్వాసానికి వెళ్లదు అని చెప్పిన వారి మాట తెగేసి అవిశ్వాసం కోసం కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన విషయం విధితమే. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా ఈనెల 27న బలపరీక్షకు ముహూర్తం ఖరారు చేసిన విషయం కౌన్సిల్ సభ్యులందరికీ తెలిసిందే. దీంతో చైర్మన్, వై చైర్మన్ పదవి గండం పోతుందని అంతర్గతంగా భావోద్వేషాలతో మంగళవారం మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ కు రాజీనామా పత్రాలు సమర్పించారు. మొదటగా చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ పేర్లు కొన్ని రోజులుగా ప్రచారంలో ఉన్న తాజాగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరిని ఎన్నుకోబోతున్నారో అన్నా దానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

# మహిళల రక్షణ కొరకు షి టీమ్ పనిచేస్తుంది: ఏ ఎస్ ఐ శ్రీదేవి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో గురుకుల స్కూల్ కళాశాల లో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాజిక అంశాలపై బాల్య వివాహాలు, గుడ్ టచ్ బడ్ టచ్, మహిళల అక్రమ రవాణా, అమ్మాయిలను వేదించడం, బాలకార్మిక వ్యవస్థ, మూఢనమ్మకాలు మొదలగు వాటి పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ శ్రీ దేవీ మాట్లాడుతూ జిల్లాలో మహిళల హక్కుల రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బల్ రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)॰ పదో తరగతి పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో ఎలాంటి పొరపాటు జరగకుండా ఉండేలా చూడాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం రోజున అలియాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు సెంట్ జోసెఫ్ పాఠశాల లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. జిల్లాలో 46766 ఆరు మంది రెగ్యులర్ విద్యార్థులకు గాను 46643 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 17 మంది ప్రవేట్‌విద్యార్థులకు గాను 7గురు పరీక్షకు హాజరయ్యారన్నారు. మాస్ కాపీ జరగకుండా చూడాలన్నారు.

ఈ సందర్భంగా ఆయన పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు.

ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాల న్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్‌తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతో పాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి, మండల అధికారి,అలియాబాద్ చీఫ్ సూపరింటెండెంట్, అధికారులు తదితరులు ఉన్నారు.

# నకిలీ ధృవపత్రాల అభియోగంతో వ్యవసాయాధికారి సస్పెండ్



నకిలీ ధృవపత్రాల అభియోగంతో సస్పెండ్ అయిన వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 19): నకిలీ ధృవపత్రాలు సమర్పించారని కొడంగల్ మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించే బాలాజీ ప్రసాద్ సస్పెండ్ అయ్యారు. కొడంగల్ నియోజకవర్గంలో దాదాపు 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ...ఇటీవల హైదరాబాద్ వ్యవసాయ కమిషనర్ కార్యాలయంలో చేపట్టిన ధృవపత్రాల పరిశీలనలో ఆయన పదో తరగతి ధృవపత్రం నకిలీదని రుజువు కావడంతో వేటు పడింది. ఆయన స్థానంలో లావణ్యను కొడంగల్ మండల వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ఏదైనా శాఖలో పని చేస్తుంటే రెండు నుంచి 8 సంవత్సరాల్లో అధికారులు కచ్చితంగా బదిలీ కావాల్సిందే..కానీ బాలాజీ ప్రసాద్ మాత్రం దాదాపు 14 సంవత్సరాలుగా కొడంగల్ నియోజకవర్గంలోనే ఏవోగా కొనసాగుతూ విధులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనపై పలు ఆరోపణలు వచ్చినా... ఉన్నతాధికారులతో తనకున్న పరిచయాలతో కొనసాగుతూ వచ్చారనే ఆరోపణలు ఉన్నాయి.

**★ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తికి ఎరువుల దుకాణం..!**

నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్న ఓ వ్యక్తికి బాలాజీ ప్రసాద్ తన పలుకుబడిని ఉపయోగించి ఎరువుల దుకాణం ఇప్పించారని, సదరు వ్యక్తి కర్నాటకలో నకిలీ పత్తి విత్తనాల గోదాంను ఏర్పాటు చేసుకొని కొడంగల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏజెంట్ల ద్వారా పత్తి విత్తనాలు అందించినట్లు రుజువు కావడంతో కొంత కాలం జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలయ్యారు. అదే విధంగా నియోజకవర్గంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ముడుపులు తీసుకొని నామమాత్రంగా తనిఖీలు చేస్తారనే ఆరోపణలు వచ్చాయి. ఫర్టిలైజర్స్ దుకాణాల తనిఖీలకు వచ్చే ఉన్నతాధికారుల సమాచారాన్ని ఆయా దుకాణాదారులకు ముందస్తుగా చేరవేయడంతో దుకాణాదారులు జాగ్రత్త వహిస్తూ వచ్చారనే ఆరోపణలు ఉన్నాయి.

**★ వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్ సస్పెండ్ అయిన విషయం వాస్తవమే**
**శంకర్‌రాథోడ్, ఏడీఏ, కొడంగల్**

కొడంగల్ మండల వ్యవసాయ అధికారి బాలాజీ ప్రసాద్ సస్పెండ్ అయిన విషయం వాస్తవమే. పదో తరగతి ధృవపత్రం సరైంది కాదని ఉన్నతాధికారులు ఆయనను ఇటీవలే సస్పెండ్ చేశారు. ఒరిజినల్ ధృవపత్రం తిరిగి తెచ్చిస్తానని ఆయన తెలపడంతో అప్పటి వరకు ఆయన విధులకు దూరంగా ఉంటారు.

# ఇంకెన్నాళ్లు డ్రైనేజీ సమస్య

- స్కూల్ ఎదుట, ప్రధాన రోడ్లపై మురుగు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ప్రయాణికులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్19):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 17వ వార్డులో డ్రైనేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానిక ప్రజలు.డ్రైనేజీ మురుగునీరు ఎగువ నుండి దిగువకు చేరి ప్రధాన రహదారిలో స్కూల్ ఎదుట నిలుస్తోంది.దీని కారణంగా స్కూల్ కి వెళ్లే విద్యార్థులు,అటు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు స్థానిక ప్రజలు. మురికి కాలువలతో ఇంకెన్నాళ్లు ఇబ్బందులు ఎదుర్కోవాలని ఆవేదన చెందుతున్నారు ప్రజలు.కోట్ల రూపాయలు అభివృద్ధికి ఖర్చు చేశామని గొప్పలు చెప్పుకునే నాయకురాలు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శ్రీరామ కాలనీలో ఉన్న సమస్యలు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నిస్తున్నారు కాలనీ ప్రజలు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 17,18,19,20వ వార్డులలో ఎక్కువగా రోడ్లు, డ్రైనేజీలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందంటున్నన్నారు.శ్రీరామ కాలనీలో ఉన్న సమస్యలపై నాయకులు, అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ,రోడ్లు వేయాలని కోరుతున్నారు.



# మాకు పట్టాలు ఇప్పించండి సారు

- మేడ్చల్ చెక్ పోస్ట్

బంజారా కాలనీ వాసుల డిమాండ్

- కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 19)॰

మాకు పట్టాలు ఇప్పించాలని మేడ్చల్ చెక్ పోస్ట్ హనుమాన్ బంజారా కాలనీ వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారీ మేరకు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం దాఖలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, మేడ్చల్ చెక్ పోస్ట్, కిష్టా పూర్ రోడ్డులోని హనుమాన్ బంజారా కాలనీ సర్వే నెంబర్: 844/ ఎ , 844/6 ల ప్రభుత్వ భూమిలో మేము గత నలుబది ఏళ్లుగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్నామని, మాకు సమీపంలోనే కాంటా కట్టుని నివసిస్తున్న కొండల విజయ కుమార్ అనే వ్యక్తి ఇటీవల మాకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పిస్తానని నమ్మించి, మా వద్ద ఆధార్ కార్డులు తీసుకుని కోర్టు నుంచి మాకు నోటీస్ లు ఇప్పించారని, అంతేకాకుండా, మమ్మల్ని బెదిరించి, మా స్థలాల నుంచి దౌర్జన్యంగా ఖాళీ చేపించి, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మిలాఖతై, మా స్థలాలను లాక్కోవటానికి చూస్తున్నాడని వాపోయారు. సదరు వ్యక్తి నుంచి మమ్మల్ని కాపాడాలని, ఇక్కడ 40 ఏళ్లుగా నివాసముంటూ, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న మాకు పట్టాలు ఇప్పించి, మాకు న్యాయం చేయాలని బంజారా గిరిజనులు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న నాయకులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 19) : మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో ఈనెల 26వ తారీకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అన్ని వర్గాల ప్రజలు, కులమతాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం పూలే అంబేద్కర్ జాతర కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ జి సూదకర్, మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు, నాయకులు డెవిడ్, గ్రామ మాజీ తాజా ఉప సర్పంచ్ సూదకర్, మహేష్, గ్రామ యవకులతో కలిసి కల్వకుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, నాగర్‌కర్నూల్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్‌కు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ప్రవీణ్ కుమార్, ఏం కుమార్, ఎం మల్లేష్ , ఎం గణేష్, ఎం వంశీ తదితరులు పాల్గోన్నారు.

# త్వరితగతిన పనులు పూర్తి చేయండి



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 19)॰ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డులో నూతనంగా నిర్మిస్తున్న క్రికెట్ గ్రౌండ్, సిట్టింగ్ గ్యాలరీ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చే సి యువతకు అందుబాటులో తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ. దివ్యజ్యోతి, నవ జ్యోతి, యువజన సంఘం అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మధుసూధన్‌రెడ్డి, వి.అరవింద్, ఎం. రామక్రిష్ణారెడ్డి, శరత్, చందు, సునీల్‌రెడ్డి, కాంట్రాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో 15 గొర్రెలు మృతి



కుక్కల దాడిలో మరణించిన గొర్రెల వద్ద బాధితులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి19) : ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన మెట్టు రమేష్, మొగుళ్ళ ఐలయ్యలకు చెందిన గొర్ల దొడ్డిలో మంగళవారం వీధికుక్కలు చొరబడి గొర్లపై దాడి చేయడంతో 15 గొర్రెలు మృతి చెందగా మరో 15 ప్రాణాపయాస్థితిలో ఉన్నాయని బాధితులు తెలిపారు. వీధికుక్కలు పెరిగిపోయాయని గతం నుండి పంచాయతీ పాలకవర్గం సభ్యులకు, అధికారులకు పిర్యాదు చేసినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదని, వీధి కుక్కల దాడిలో తము దాదాపు 2లక్షల వరకు నష్టపోవల్సి వచ్చిందని వారు వాపోయారు. కుక్కలను చంపవద్దని చెపుతున్న వారు ఇలా కుక్కల దాడిలో గతంలోనూ లేగదూడ, గొర్రెలు మృతి చెందిన సంఘటనలకు ఏమి సమాధానం చెపుతారని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైన స్పందించి వీధికుక్కలను నివారించాలని కోరారు. ఈ మేరకు బాధితలను మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కందుల రాజు ముదిరాజ్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుకల నర్సింహా, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కొమ్ము శ్రీనివాస్ యాదవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నుండి కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బీఎస్పి కల్వకుర్తి ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్, ఆయన అనుచరులు మంగళవారం హైదరాబాదులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి కెసిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కొమ్ము శ్రీనివాస్ యాదవ్ తెలిపారు, ప్రతికార్యకర్త సైనికులుగా పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## నూతన అర్.డి.ఓగా మదు మోహన్





**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నారాయణ పెట్ జిల్లా నూతన అర్.డి.ఓ గా శనివారం రోజున మధన్ మోహన్ గారు బాధ్యత చేపట్టినా తర్వాత మంగళవారం రోజున కార్యాలయం, సుబ్బందితో మిట్టింగ్ సమావేషం ఏర్పాటు చేశారు. 2024 లో జరిగే ఎలక్షన్ ల పై చర్చించారు సమావేశం భాగంగా ఏ. ఓ వేంకటేష్ మరియు డి.టి బాల్ రాజ్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గోన్నారు, జిల్లా లోని ఉన్నా అన్ని మండలలా తహసిల్దారు లతో మిటింగ్ సమవేషం చేయడం జరిగినది. సమావేశం తర్వాత రెండవ రోజు పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాస్తున్నటువంటి పరీక్ష కేంద్రాలను శ్రీ సాయి స్కూల్ మరియు గ్రౌండ్ స్కూల్ లను సందర్శించారు.

## ఆకస్మిక తనిఖీ..



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని రఘుపతి పేట గ్రామపంచాయతీని మంగళవారం ఎంపీడీవో వెంకట్ రాములు కస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నటువంటి ఏడు రకాల త్రాగునీటి రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు, అదేవిధంగా ఇంటి పన్నుల వసూళ్లు, శానిటేషన్, నర్సరీలో మొక్కల పెంపకం, ఉపాధి హామీ పనులు తదితర అంశాలపై పంచాయతీ కార్యదర్శులతో చర్చించారు, అనంతరం అంగన్వాడి సెంటర్లలో తనిఖీలు నిర్వహించి సెంటర్ల పనితీరును తెలుసుకున్నారు, ఆయన వెంట ఏపీవో రాజు, ఈసీ చందన, పంచాయతీ కార్యదర్శి వంశీ, ఐసిడిఎస్ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు పనిచేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం సంతోష్**





**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సాధారణ లోకసభ ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛా యుత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు బాధ్యతతో పని చేయాలనీ, వారికీ సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి బి.ఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరములో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టికల్ సర్విలేయన్స్, వీడియో వివింగ్ సర్వేలేన్స్, బృందాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని అధికారులకు తెలిపారు. అధికారులకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్విలేయన్స్ టీం బాధ్యతలను తెలియజేశారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా పెట్టి విస్తృత తనిఖీలు నిర్వహించి అక్రమంగా నగదు మద్యం రవాణాను అరికట్టాలన్నారు. ఏప్రిల్ 18 నుండి ఎన్నికలు పూర్తయ్యే వరకు నిరంతరంగా టీములన్ని చురుకుగా పనిచేయాలన్నారు. సి- విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి 100 నిమిషాలలో పరిష్కరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా 50 వేలకు మించి నగదును తీసుకొని వెళ్తే కచ్చితంగా ఆధారాలు చూపించాలని, లేకుంటే అట్టి నగదును సీజ్ చేయడం జరుగుతుందన్నారు. 10 లక్షల వరకు స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల కమిటీ ద్వారా పూర్తి ఆధారాలను పరిశీలించిన పిదప విడుదల చేయడం జరుగుతుందని, అంతకంటే ఎక్కువ ఉన్న నగదును ఇన్ కం టాక్స్ అధికారుల పరిధిలోకి వెళుతుందన్నారు. నగదు స్వాధీనం చేసుకునేటప్పుడు ఖచ్చితంగా వీడియో కవరేజ్ చేయాలని సూచించారు. గతంలో జరిగిన లోపాలను సరి చేసుకుని పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలు కల్పించే విధంగా క్షేత్రస్థాయిలో సన్నద్ధమవ్వలని, పార్లమెంట్ ఎన్నికలలో సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. రామ్ చందర్, డి.ఆర్.డి.ఓ నర్సింగ్ రావు, ఎఫ్‌యస్‌టి, యస్‌యస్‌టి, వియస్‌టి, వివిటి బృందాలు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్డులో బస్టాండ్ ఆవరణలో గతంలో గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలోనే ప్రెస్ క్లబ్ కోసం గ్రామపంచాయతీ తీర్మానం మేరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందని అట్టి స్థలంలో నిర్మాణంలో ఉన్న దుకాణాలపై మంగళవారం టి ఎస్ఆర్‌టిసికి చెందిన డిఎం మరియు కొందరు ఉద్యోగులు దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ అందులో ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేశారని అలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకొని ప్రెస్ క్లబ్ కు రక్షణ కల్పించాలని స్థానిక జర్నలిస్టులు పోలీసులను ఆశ్రయించారు. గతంలో కబ్జాకు ఎక్కించిన వారి ఆగడాలను ఎండగట్టి నిర్మాణం చేపట్టిన జర్నలిస్టులకు ఆర్టీసీ అధికారులు బెదిరింపులకు దిగడం జరిగిందని ఇటీవల కబ్జాకు ఎక్కించిన సంఘటన మంగళవారం ఉదయం స్థానిక ఎస్సై కు రాతపూర్వకంగా మరియు మౌఖికంగా ఫిర్యాదు చేసిన సందర్భంలో పోలీసులు ఇరువురిని పిలిపించి మాట్లాడుదామని వివరించారని కానీ ఆర్టీసీకి చెందిన ఉద్యోగులు దౌర్జన్యంగా జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కబ్జాకు ఎక్కించారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. డివి చారి బాబురావు బాల్రెడ్డి శ్రీశైలం రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నట్లు వారిపై ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కందికొండ మోహన్ పి వెంకటస్వామి కంచర్ల శ్యామ్ దస్తగిరి ఎస్ఎస్ బాబు సహదేవుడు సందు యాదగిరి కందికొండ రమేష్ భరత్ వసీం విజయ భాస్కర్ శ్రీహర్ష రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకోని ఆర్అండ్‌బిఈఈ కార్యాలయం




**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** రోడ్లు, భవన కార్యనిర్వాకాశాఖ సహాయ కార్యనిర్వాకాశాఖ డివిజన్ ఇ.ఇ అధికారుల కార్యాలయం ఉన్నరా లేక కేవలం బోర్డు మాత్రమే ఉందా అంటూ ప్రజలు కోడై కుస్తున్నరు ఈ కార్యాలయానికి ఎప్పుడు వేసిన తాళం వేసినట్లే ఉంటుంది. అధికారులు ఉండరు, కార్యాలయం సిబ్బంది ఉండరు బయట బోర్డు మాత్రం నామమాత్రంగా ఉంచారు. ప్రజలుఏదైనా సమాచారం వివరాలు తెలుసుకుందాం అంటే కార్యాలయం బయట అధికారి యొక్క వివరాలు, కార్యలయం పని వేళలు అవి ఏవి కనిపించడం లేదు ఈ అధికారులు ఎవరికి అందుబాటులో ఉండకుండా అన్యాయంగా జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, నెల నెలకి వేయిల రూపాయలు చెల్లించి కార్యాలయానికి అద్దెలు, కరెంటు బిల్లులు వృధాగా చెల్లిస్తున్నారు ఈ ఈవిషయమై జిల్ల స్థాయి అధికారులు చొరవ తీసుకొని సమేపాలన పాటించని అధికారుల పై చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, టౌన్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757